క్లుప్తంగా

పిడుగుపాటుకు పాడైన ట్రాన్స్‌ఫార్మర్



పాడైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

బలిజిపేట: మండలంలో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన చిరు జల్లులు కురిసిన సమయంలో పిడుగు పడి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పాడవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల బారిన పడడంతో 80సర్వీసులకు చెందిన వారికి అసౌకర్యం కలిగింది. విద్యుత్‌శాఖ అధికారులు సోమవారం దానికి మరమ్మతు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

బహిరంగ సభ పోస్టర్ విడుదల



బలిజిపేటలో గాంధీ విగ్రహం వద్ద పోస్టర్లతో కార్మికులు

బలిజిపేట: ఈనెల 5వ తేదీన విశాఖపట్నంలోని స్టీల్‌ప్లాంట్ గేట్ కూర్మన్నపాలెంలో వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మన్మథరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బహిరంగసభ పోస్టర్‌ను బలిజిపేటలోని గాంధీ విగ్రహం వద్ద సోమవారం విడుదల చేశారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

వర్షం కురవాలని జలాభిషేకం



నీరుతో ఉన్న బిందెలతో క్యూకట్టిన మహిళా రైతులు

సీతానగరం: మండలంలోని గాదెలవలస పరిసరగ్రామాలను వరుణదేవుడు కరుణించి వర్షాలు కురిపించాలని కోరుతూ గాదెలవలస శివాలయంలో సోమవారం జలాభిషేకం చేశారు. ఈ మేరకు నిర్వాహక సభ్యులు బి.శివకుమార్, వెంకటనాయుడు మాట్లాడుతూ పంట పొలాలు పచ్చగా ఉన్నప్పటికీ వర్షాలు కురవక పోవడంవల్ల పంటల అదునుకు తగిన నీరులేక పోవడంతో వర్షం పడాలని కోరుతూ పరమశివునికి జలాభిషేకం చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ మేరకు గ్రామపెద్దలు, ఆలయ అర్చకుల సూచన మేరకు శివాలయంలో శివుని లింగం మునిగినంతవరకూ రాగిబిందెలతో వందలాది మంది మహిళా రైతులు సేకరించిన నీరుతో జలాభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.

రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ



ఎ.వెంకంపేటలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్న రంగునాయుడు

మక్కువ: మండలంలోని ఎ.వెంకంపేట గ్రామానికి చెందిన రైతులకు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు సోమవారం పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగనన్న భూసర్వే కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ అధికారులు భూముల సర్వే చేపట్టి 770 మంది రైతులకు పాస్ పుస్తకాలు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ దొడ్డి హైమావతి, వైఎస్సార్‌సీపీ నాయకుడు పెంట కిశోర్, రెవెన్యూ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సేవ్ జర్నలిజం



సేవ్ జర్నలిజం డే కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు కమిటీ సభ్యులు

పార్వతీపురంటౌన్: ఐజేయూ, ఏపీడబ్ల్యూజే రాష్ట్రశాఖ పిలుపుమేరకు పార్వతీపురం ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు కమిటీ సభ్యులు గంగి శ్రీనివాసరావు, అల్లువాడ కిశోర్, సత్యనారాయణ, పాణిగ్రాహి తదితరులు మాట్లాడుతూ జర్నలిస్టులకు భద్రత కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి



పార్వతీపురం టౌన్: మున్సిపల్ కార్మికులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు



పాచిపెంట: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ ప్రమీల, వైఎస్సార్‌సీపీ నాయకులు



బలిజిపేటలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సీతానగరం: తహసీల్దార్ కార్యాలయంలో మహాత్ముని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ ఎన్వీ రమణ



పార్వతీపురం టౌన్: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జోగారావు



సీతానగరం: బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్.జయమణి



సాలూరు: మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ



సాలూరు: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, తదితరులు



పార్వతీపురం టౌన్: గాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న డీఎస్పీ మురళీధర్



మక్కువ: మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగిస్తున్న రంగునాయుడు

బలిజిపేట: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అందులో భాగంగా బలిజిపేటలో గాంధీ విగ్రహానికి సర్పంచ్ రాఘలత, ఎంపీపీ జి.నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, వైఎస్సార్‌సీపీ మండలశాఖ అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, టి.ప్రసాద్ తదితర నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగమణి మాట్లాడుతూ అందరం బాపూజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

సీతానగరంలో..

సీతానగరం: మహాత్మా గాంధీజీ జయంతి ఉత్సవాలు మండలంలోని అన్నిగ్రామాల్లో సోమవారం ఘనంగా జరిగాయి. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మండలకేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బి.శ్రీరాములునాయుడు, ఎంపీటీసీలు సూర్యనారాయణ, ఎస్.గౌరి సచివాలయ కన్వీనర్లు పూలమాలలువేసి నివాళులర్పించారు. పెదభోగిలి పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ జె.తేరే జమ్మ, ఆర్య వైశ్య సేవాసంఘం, వాసవీక్లబ్ ప్రతినిధులు ఏవీ సత్యనారాయణ, కె.శ్రీనివాసరావు, ఎం.విశ్వేశ్వరరావు, కె.లక్ష్మణరావు గ్రామపెద్దలు మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్వీ రమణ ఆధ్వర్యంలో సిబ్బంది మహనీయుడి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే ఎస్.జయమణి బాపూజీ విగ్రహం వద్ద నివాలులర్పించారు. లచ్చయ్యపేటలో జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ సింహాచలం మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేశారు.

మహాత్మాగాంధీ సరికొత్త పోరుబాట

పార్వతీపురంటౌన్: స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అహింస, సత్యాగ్రహమనే సిద్ధాంతాలను ఆచరించి విజయం సాధించి ప్రపంచానికి సరికొత్త పోరుబాటను మహాత్మాగాంధీ పరిచయం చేశారని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి జితిపితకు నివాళులర్పించారు.

గాంధీ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

గాంధీ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ సత్రంలో వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గోపాలపురం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ సిబ్బంది ఎమ్మెల్యే జోగారావు అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్‌చైర్మన్లు యిండుపూరు గున్నేశ్వర రావు, కొండపల్లి రుక్మిణి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్ మంత్రి రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, మండల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా..

మక్కువ: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సచివాలయంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు గాంధీ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి నివాళలర్పించారు. అలాగే కోన, ఎస్.పెద్దవలస సచివాలయాల్లో ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు మహాత్మాగాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు.

పాచిపెంటలో..

పాచిపెంట: మహాత్మా గాంధీ జయంతి స్థానిక మండల పరిషత్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బి. ప్రమీల, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ ప్రమీల మాట్లాడుతూ, స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ చేసిన పోరాటం భావితరాలకు ఆదర్శమన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ పాత్రుడు, మాజీ సర్పంచ్ పాచిపెంట వీరంనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు దండి ఏడుకొండలు, పద్మాపురం సర్పంచ్ బడ్నాన వీరయ్య, గిరిజన సంఘ నాయకులు శ్రీనివాసరావు, హైస్కూల్ కమిటీ చైర్మన్ పెనుమజ్జి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

డెక్కత అప్పారావు సాలూరు గాంధీ..

సాలూరు: దివంగత ప్రజానాయకుడు డెక్కత అప్పారావు సాలూరు గాంధీగా పేరుగాంచాడని ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. డెక్కత అప్పారావు జయంతి సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాలూరు నియోజకవర్గంలో వెంగళ రాయసాగర్, జూట్ ఫ్యాక్టరీ సాధనకు అప్పారావు ఎంతో కృషి చేశారన్నారు.

సాలూరులో..

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ , కమిషనర్ జయరామ్, తదితరులు.. మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, తదితరులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గాంధీజీ ఆశయాలు ఆదర్శం కావాలి

పార్వతీపురంటౌన్: గాంధీజీ ఆశయాలు యువతకు ఆదర్శం కావాలని పార్వతీపురం డివిజన్ డీఎస్పీ మురళీధర్ అన్నారు. ఈ మేరకు సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సై ఇన్‌స్పెక్టర్ సీహెచ్ లక్ష్మణరావు, ఆర్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన పింఛన్ల పంపిణీ



బళ్ల కృష్ణాపురంలో పింఛన్ ఇస్తున్న ఉపసర్పంచ్ జగన్నాథం



లక్ష్మీపురంలో పింఛన్ పంపిణీ చేస్తున్న సచివాలయ కన్వీనర్ సీహెచ్ సురేష్‌కుమార్

సీతానగరం: జగనన్న పింఛన్ కానుకల పంపిణీ మండలంలో రెండవ రోజు సోమవారం కొనసాగింది. చుట్టరికానికి, అనారోగ్యం కారణంగా బయటకు వెళ్లినవారికి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వలంటీర్లు రెండోరోజు పింఛన్ పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బళ్లకృష్ణాపురంలో సీడీసీ మాజీ చైర్మన్ ఎస్.రామకృష్ణ పింఛన్లు పంపిణీ చేశారు. లక్ష్మీపురంలో సచివాలయ కన్వీనరు సీహెచ్ సురేష్‌కుమార్, బగ్గందొరవలస, గెడ్డలుప్పి గ్రామాల్లో సర్పంచ్‌లు నారాయణరావు, తిరుపతిరావు, ఎంపీటీసీలు పింఛన్ కానుకలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వంలంటీర్లు, గృహసారథులు, గ్రామపెద్దలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

- జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు



రాజాం సిటీ: పెనుబాకలో వీఏఏలు చేస్తున్న ఈ-క్రాప్ నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రామారావు

రామభద్రపురం: వ్యవసాయ రంగానికి, రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యమిస్తోందని జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు అన్నారు. మండలంలోని కొడంకెంగువ గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం ఆయన అకస్మికంగా సందర్శించి, సిబ్బంది పనితీరు, రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతుల పంటకు సంబంధించి, ఈ-క్రాప్ నమోదు, ఈకేవైసీ నమోదులపై ఏవో వెంకటయ్యను ఆరాతీశారు. జేడీ మాట్లాడుతూ విత్తనాల దగ్గర నుంచి పంట కొనుగోలు వరకు రైతుకు అవసరమైన అన్ని సేవలను ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ-క్రాప్ నమోదు కార్యక్ర మం తీసుకువచ్చిందన్నారు. రైతులంతా తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని కో రారు. దీనివల్ల పంట నష్ట పరిహారం ఇవ్వడం, పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, బ్యాంకు రుణాల మంజూరు, ఎరువులు, పురుగుమందుల సరఫరా, వైఎస్సార్ యంత్ర పరికరాలు ఇవ్వడం, పెటుబడి సాయం మంజూరు సులభతరమవుతాయన్నారు. ఈ నెల 10వ తేదీ ఈ-క్రాప్ నమోదుకు ఆఖరు గడువు అని, ప్రతీ రైతు ఈ-క్రాప్ నమోదు, ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఆయా పనులను ఏవోలు, వీఏఏలు, వీహెచ్‌లంతా వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ ఎం. శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

90 శాతం ఈ-క్రాప్ నమోదు..

తెర్లాం: మండలంలోని కుమ్మరిపేటలో ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను వ్యవసాయ శాఖ జేడీ వి.టి.రామారావు సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఈ-క్రాప్ నమోదు చేసుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, వీఏఏలు పొలాలకు వచ్చినప్పుడు రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ-క్రాప్ నమోదును సకాలంలో పూర్తి చేయాలని వీఏఏలకు ఆదేశించారు. తెర్లాం మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో 20, 260 ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 90 శాతం ఈ-క్రాప్ నమోదు పూర్తయిందన్నారు. మిగిలిన 10 శాతం ఈ-క్రాప్ నమోదును వారం రోజుల్లో పూర్తికి చర్యలు తీసుకుంటున్నామని వీఏఏలు తెలిపారు. కార్యక్రమంలో బొబ్బిలి ఏడీఏ శ్యామ్ సుందర్, మండల వ్యవసాయాధికారి జి.సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ వేగవంతం..

రాజాం సిటీ: ఈ-క్రాప్ నమోదు పూర్తి చేసుకున్న రైతులు ఈకేవైసీ చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి రామారావు సూచించారు. సోమవారం మండలంలోని పెనుబాక గ్రామంలో చేపడుతున్న ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను పరిశీలించిన ఆయన రైతుల పొలాల వద్దకు వెళ్లి, ఈ-క్రాప్ నమోదు చేయాలని, అలాగే ఈకేవైసీని వేగవంతం చేయాలని వీఏఏలకు సూచించారు. కార్యక్రమంలో ఏవో ఎం.రేణుకాసాయి తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: మండలంలోని గొల్లాది గ్రామంలో సోమవారం పర్యటించిన జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు రైతులతో కాసేపు మాట్లాడారు. పండిస్తున్న పంటలకు సంబంధించి, ఈ-క్రాప్ నమోదు, ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.

నేటి నుంచి మండల స్థాయి శిక్షణ సమావేశాలు

సాలూరు: ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై మంగళవారం నుంచి మండల స్థాయి శిక్షణ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర తెలిపారు. సోమవారం ఆయన తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ, మంగళవారం మెంటాడ మండలం చల్లపేటలో.. 4న సాలూరు మున్సిపాలిటీలో.. 5న మక్కువ మండల కేంద్రంలో.. 6న పాచిపెంట మండల కేంద్రంలో.. 7న సాలూరు మండలానికి సంబంధించి సాలూరు పట్టణంలో సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

వన్యప్రాణులను సంరక్షించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

సాలూరు: వన్యప్రాణులను సంరక్షించాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామారావు అన్నారు. వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. వన్యప్రాణుల సంరక్షణ గురించి వివరించి, నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు, నీడ్ డైరెక్టర్ వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

గణపతి లడ్డూ వేలం

తెర్లాం: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కుమ్మరిపేటలో గణపతి లడ్డూ వేలంపాట సోమవారం నిర్వహించారు. ఇదే గ్రామానికి చెందిన గోలి వెంకటరమణ(రాజు) రూ.25 వేలకు లడ్డూ దక్కించుకున్నారు. అనంతరం గణేశుని విగ్రహ ఊరేగింపు, నిమజ్జనోత్సవం ఘనంగా చేపట్టారు.

ప్రభుత్వంలో భాగమే ప్రభుత్వ ఉద్యోగులు



సేవాకరదీపిక-ఉద్యోగ దీపిక పుస్తకావిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు, డీఆర్‌ఓ వెంకటేశ్వరరావు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: రాష్ట్ర ప్రభుత్వంలో భాగమే ప్రభుత్వ ఉద్యోగులని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కరదీపిక, విషయ సూచిక ఉద్యోగులకు పింఛన్ దారులకు అవసరమైన పూర్తి సమాచార సమూహ వేదికగా నిలిచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సేవాకరదీపిక-ఉద్యోగ దీపిక అనే పుస్తకాన్ని డీఆర్‌ఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జోగారావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, శ్రేయస్సుకు వెనుకడుగు వేయకుండా ముందుకు సాగుతుందన్నారు. ఆనాడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా ఏదైతే హామీలిచ్చారో తు.చ తప్పకుండా నెరవేరుస్తూ ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎన్జీఓ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, జాయిస్ పబ్లికేషన్స్ అధినేత సంజీవ్ మాస్టారు, వైఎస్సార్ సీపీ టౌన్ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధి పనులు

- గ్రామసభలో ఎంపీపీ బి.రమణమ్మ



పెదంకలాం గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ బి. రమణమ్మ

సీతానగరం: ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో అర్హులైన వారందరికీ ఉపాధి కల్పించడంతోపాటు వలసల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎంపీపీ బి.రమణమ్మ కోరారు. ఈ మేరకు మండలంలోని పెదంకలాంలో సర్పంచ్ బి.శ్రీనివాసరావు అధ్యక్షతన ఉపాధి పనుల కల్పనకు ప్రణాళికల తయారీకి సోమవారం గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ రమణమ్మ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో వలసలు నివారించగలిగామని భవిష్యత్‌లో వలసలు వెళ్లకుండా ఉండేందుకు ఇప్పటినుంచే జాగ్రత్త పడాలని కోరారు. ఈ నేపథ్యంలో గ్రామసభలో ఇప్పటికి 20 పనులు గుర్తించామన్నారు. పెదంకలాంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ భాను, లచ్చయ్యపేటలో ఎన్ఆర్ఈజీఎస్ జేఈ కృష్ణ గ్రామసభల్లో మాట్లాడుతూ 2024– 25 ఆర్థిక సంవత్సరానికి అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పనులు కల్పించడానికి గ్రామసభల ద్వారా ప్రజల ఆమోదం మేరకు పనులను గుర్తిస్తామని తెలిపారు. లచ్చయ్యపేట గ్రామసభలో జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ సింహాచలం ఆధ్వర్యంలోను, తామరఖండి, బగ్గందొరవలస, బళ్లకృష్ణాపురం, కొత్తవలస, గెడ్డలుప్పి, గుచ్చిమి, కాశీపేట, అంటిపేట, సూరంపేట, పణుకుపేట తదితర గ్రామాల్లో ఆయాగ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సీనియర్ సివిల్ జడ్జి బాబు

రాజాం సిటీ: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని, ప్రతిఒక్కరూ తమకు దగ్గరలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని రాజాం సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు అన్నారు. స్వచ్ఛభారత్ దివస్ సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. జడ్జి స్వయంగా చీపురుపట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది అందరి బాధ్యత అని, మనం పని చేసే ప్రదేశం, ఇల్లు, పరిసరాలు అన్నీ శుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేయవద్దని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పి.ఎస్.వి.బి. కృష్ణసాయితేజ తదితరులు పాల్గొన్నారు.